**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.01.2019.**

# రోడ్డు భద్రతపైన అవగాహన కార్యక్రమం

ఈ రోజు విజయవాడ రోటరీ క్లబ్ వారు రోటరీ క్లబ్ ఆఫ్ చెన్నై వారు విజయవాడ పోలీసుశాఖ సౌజన్యంతో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి, పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డులోని, ఇంద్రప్రస్థానం హోటల్‌లో రహదారి భద్రతపై చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకత మరియు వాటి అమలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించడం జరిగింది. అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, సీట్ బెల్ట్‌ను ధరించక పోవడం, త్రిపుల్ డ్రైవింగ్, ఓవర్‌టేకింగ్, ముందస్తు భద్రత చర్యలు చేపట్టకపోవడం వలన కలిగే రహదారి ప్రమాదాలు, రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, ముందస్థు భద్రతా చర్యల గురించి చర్చించారు.

రేపు అనగా ది.11.01.2019న రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమంలో భాగంగా, బెంజ్ సర్కిల్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద హెల్మెట్ వాడకంపై షో నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుంది.

ది.11.01.2019న జరిగే కార్యక్రమంలో అమెరికన్ ఆసుపత్రి సెంటర్, రైతు బజార్, రాఘవయ్యాపార్క్, బందర్ రోడ్డు, కృష్ణలంక నేషనల్ హైవే, వారధి ఏరియాలలో జరుగు ప్రమాదాలను గూర్చి మరియు స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి కూలంకషంగా చర్చించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి వారి వద్ద నుండి సలహాలను సూచనలు కూడా అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ఈ కార్యక్రమానికి విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ముఖ్యఅతిధిగా విచ్చేయనున్నారు.

రోడ్డు భద్రతా అవగాహన, ఈ కార్యక్రమం జనవరి 2న ప్రారంభమై తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరిగా ఒంగోలు వద్ద ముగియనున్నాయి. ట్రాఫిక్ అడ్వైజరీ మీటింగ్ రోటరీ క్లబ్బువారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

-- xx --